ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# మన ప్రజాప్రతినిధి
తెలుగు దిన పత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :125 ఆదివారం మార్చి 1 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## బల్కంపేట ఆలయంలో మల్టీ లెవల్ పార్కింగ్‌కు గ్రీన్ సిగ్నల్

-టెండర్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశాలు
-పనులు వెంటనే ప్రారంభించాలి మంత్రి కొండా సురేఖ
-భక్తులకు సౌకర్యాల మెరుగుదల లక్ష్యం



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (మనప్రజాప్రతినిధి): బల్కంపేట ఆలయ పరిసరాల్లో మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి టెండర్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పార్కింగ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం పార్కింగ్ సదుపాయాల కొరత కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి తెలిపారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు భక్తులకు సౌకర్యవంతమైన వాహన నిలుపుదల వసతి కల్పించేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని చెప్పారు. టెండర్ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా పారదర్శకంగా పూర్తి చేయాలని, పనులు ప్రారంభమైన తర్వాత నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యం, ఆలయ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి ప్రాజెక్టును వేగవంతం చేయాలని సూచించారు



## కోకాపేటలో శారదా పీఠానికి భూముల కొనసాగింపు

-జల మండలికి కేటాయింపుల పై సమీక్ష
-నిర్మాణాల వివరాలు తెలియజేయలేదని ఆగ్రహం
-భూములు పీఠానికే కొనసాగించాలని సీఎం ఆదేశం



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్ కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఠానికి కేటాయించిన భూములను జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ కొనసాగుతున్న నిర్మాణ పనులపై పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణాల తాజా పరిస్థితిని తెలుసుకున్నారు. భూములను జల మండలికి కేటాయించే సమయంలో అక్కడ ఇప్పటికే కొనసాగుతున్న నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జల మండలికి చేసిన కేటాయింపులను రద్దు చేసి, భూములను శారదా పీఠానికే కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే నిర్మాణాలు, ఇతర పరిస్థితులపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వివరించాలని పీఠం ప్రతినిధులకు సూచించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు

## హైదరాబాద్‌ను కుప్పకూల్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే కేటీఆర్

-రెండు ఏళ్లలో అన్ని రంగాల్లో రాజధానికి దెబ్బ
-అవినీతి, రియల్ ఎస్టేట్ రాజకీయాలే కారణమని ఆరోపణ
-నగర సమస్యలపై పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధం



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (మనప్రజాప్రతినిధి): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరాన్ని రెండు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో అధోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెట్టివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. నగర ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన ఆర్థిక ప్రయోజనాలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలకే ప్రాధాన్యత ఇస్తూ పరిపాలన సాగుతోందని ఆరోపించారు. హైదరాబాద్ పార్టీ నేతలతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధానిలో పారిశుధ్యం నుంచి ప్రజా రవాణా వరకు అన్ని రంగాల్లో పరిస్థితి దిగజారిందని కేటీఆర్ అన్నారు. దోమల నివారణలో వైఫల్యం, కరెంట్ కోతలు, తాగునీటి ఇబ్బందులు, చెత్త నిర్వహణ లోపాలు నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి, వ్యాపార వాణిజ్యాలు క్షీణించాయని, నగర ఆర్థిక వ్యవస్థ బలహీనపడిందని విమర్శించారు. తన స్వప్రయోజనాల కోసం 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేర్లతో కొత్త ప్రాజెక్టులను ప్రోత్సహిస్తూ ఉన్న హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా నుంచి టీడీఆర్ వరకు పలు భూమి కుంభకోణాలు జరిగాయని, కుటుంబ సభ్యులు, అనుచరుల ప్రయోజనాల కోసం వేల కోట్ల రూపాయల భూముల వ్యవహారాలు నడుస్తున్నాయని అన్నారు. ప్రజలు ఓట్లు వేయలేదన్న కక్షతోనే నగరంపై ప్రతీకార ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు.



బీఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాల పాటు హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మెట్రో నగరంగా తీర్చిదిద్దామని కేటీఆర్ గుర్తు చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయం, మెరుగైన పారిశుధ్యం, ప్రజా రవాణా వంటి అంశాల్లో నగరాన్ని ముందుకు తీసుకెళ్లామని పేర్కొన్నారు. అదే విశ్వాసంతో ప్రజలు రెండు సార్లు మేయర్ పీఠాన్ని తమ పార్టీకి అప్పగించారని అన్నారు. సమీక్షా సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాల్సిన నగర సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల దృష్ట్యా పార్టీ కార్యకలాపాల సమన్వయానికి వివిధ బాధ్యతలను నేతలకు అప్పగించినట్లు వెల్లడించారు. నగర ప్రజల ఆకాంక్షలను పరిరక్షించేందుకు, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు అన్ని విధాలా పోరాటం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## 19 మంది పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు

-పదవీ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించిన సీపీ వి.సి. సజ్జనార్
-ఆరోగ్యంగా, చురుకుగా శేష జీవితం గడపాలని సూచన
-ఆర్థిక లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందుతున్న 19 మంది పోలీసు అధికారులకు నగర పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ ఘనంగా వీడ్కోలు పలికారు. వీరిలో నలుగురు ఉపనిరీక్షకులు, పది మంది సహాయ ఉపనిరీక్షకులు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళు ్లు, ముగ్గురు ఇతర సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో సీపీ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ తన తరఫున, నగర పోలీసు విభాగం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఫుట్ పెట్రోలింగ్ నుంచి ఆధునిక వాహనాలతో గస్తీ వరకు మారుతున్న కాలానికి అనుగుణంగా వారు అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు నిబద్ధతతో పనిచేసిన అనుభవజ్ఞులైన అధికారులు పోలీసు శాఖకు అమూల్యమైన సేవలు అందించారని పేర్కొన్నారు. పదవీ విరమణ ఒక కొత్త ఆరంభమని, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని సీపీ సూచించారు. నిత్యం ఏదో ఒక వ్యాపకంతో చురుకుగా ఉండాలని, శారీరకమానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. రిటైర్మెంట్ ప్రయోజనాల రూపంలో వచ్చే నగదును ప్రభుత్వ బ్యాంకులు లేదా తపాలా కార్యాలయాల్లో భద్రపరచుకోవాలని సజ్జనార్ తెలిపారు. అధిక లాభాల ఆశ చూపే మోసగాళ్ల పట్ల, ముఖ్యంగా సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కుటుంబ సభ్యులు కూడా విశ్రాంత అధికారులకు మానసికంగా అండగా నిలవాలని కోరారు.

## కనకదుర్గమ్మ దర్శించుకున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి
-రెండు రాష్ట్రాల ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు
-ఆలయ అధికారులకు కృతజ్ఞతలు



విజయవాడ, ఫిబ్రవరి28(మనప్రజాప్రతినిధి): విజయవాడలోని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. దర్శనం అనంతరం ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులతో ఆత్మీయంగా ముచ్చటించడం సంతోషంగా



అనిపించిందని పేర్కొన్నారు. దర్శన సమయంలో ఆలయ అర్చకులు, అధికారులు, పాలక మండలి సభ్యులు అందించిన సత్కారానికి మంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ పరంపరలు, భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని ఆకాంక్షించారు.

## వేట్లపాలెం బాణాసంచా కేంద్రంలో ఘోర పేలుడు

-సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా కలెక్టర్
-క్షతగాత్రులను జీజీహెచ్‌కు తరలింపు
-సహాయక చర్యలు ముమ్మరం



కాకినాడ, ఫిబ్రవరి 28 (మనప్రజాప్రతినిధి): కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం వద్ద ఉన్న బాణాసంచా తయారీ కేంద్రంలో సంభవించిన భారీ పేలుడు స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించి మంటలు చెలరేగడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు భయాందోళనలకు గురయ్యారు. పేలుడు ధాటికి సమీప ప్రాంతాలు కంపించగా, దట్టమైన పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితులను సమీక్షించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టగా, పోలీసు అధికారులు ప్రాంతాన్ని పూర్తిగా ముట్టడి చేసి సహాయక చర్యలను వేగవంతం చేశారు. ఘటనకు గల కారణాలపై అధికారులతో కలిసి కలెక్టర్ సమగ్రంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. పేలుడు కారణంగా గాయపడిన వారిని అంబులెన్సుల ద్వారా కాకినాడ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులకు అత్యవసర వైద్యసేవలు అందేలా ప్రత్యేక వైద్య బృందాలను సిద్ధం చేశారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందిస్తామని జిల్లా యంత్రాంగం హామీ ఇచ్చింది. ఘటనపై పూర్తి నివేదిక సిద్ధం చేసి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

## వెలుగుమట్ల భూదాన్ భూములపై ఘర్షణాత్మక పరిణామాలు

-ఇళ్ల కూల్చివేతపై ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం
-పేదలపై దౌర్జన్యమా..? ప్రభుత్వంపై



2

# జనగామ ఆర్టిసి డిపో మేనేజర్ ని కలిసిన సర్పంచులు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, జనగామ జిల్లా కేంద్రంలోని టి జి ఎస్ ఆర్ టి సి జనగామ డిపో మేనేజర్ స్వాతి ని మర్మాముల,బండ నాగారం, లక్ష్మాపురం గ్రామాల సర్పంచులు సుందరగిరి సత్యనారాయణ గౌడ్, ఇజ్జగిరి రాములు,నూకల రాజిరెడ్డి,కలిసి బండనాగారం బస్సు సర్వీసు పాత రోజుల్లో వచ్చే సమయాలలో మాత్రమే మరియు బంజారా గ్రామము వరకు బస్సు రవాణా పొడిగించాలని మరియు చేర్యాలలో నైట్ హాల్ట్ ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ ని సర్పంచులు కోరడం జరిగింది.ఇట్టి విషయానికి సానుకూలంగా డిపో మేనేజర్ స్పందించడం జరిగింది.

# మర్మాముల గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సత్యనారాయణ



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,మద్దూరు మండలం,మర్మాముల మరియు బంజర గ్రామాల్లో సాఫియో ది నోడెల్ ఏజెన్సీ ఆఫ్ సాక్ష్యం (Sapio the nodal agency of saksham )ఆధ్వర్యంలో కట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని మర్మాముల గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలోఏరియా మేనేజర్ సౌజన్య, ఫీల్డ్ ఆఫీసర్ గొల్లపల్లి రజిత,భాగ్యలక్ష్మి మరియు వంశీ కార్యదర్శి అశోక్,వార్డు మెంబెర్స్ శిక్షణ స్టూడెంట్స్ పాల్గొన్నారు.సాఫియో సంస్థ చేస్తున్న సేవలను సర్పంచ్ కొనియాడారు.ఇంకా ఈ కార్యక్రమంలో కుట్టుమిషన్ నిర్వాహకులు, మహిళలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 28: మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమాసింగ్ ను టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులుమర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మొక్కతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేసినప్పుడు సహకరించిన ఉద్యోగులు మునుముందు కూడా అదే విధంగా ప్రభుత్వ యంత్రాంగం ఉద్యోగులు సహకరించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు పజాలుద్దీన్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సతీష్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, చంద్రహాస్, సహ అధ్యక్షుడు శ్రీకాంత్, స్వాతి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ అవసరంసీతక్క

## -మహిళల న్యాయవ్యవస్థలో భాగస్వామ్యం కీలకం
## -భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణపై దృష్టి
## -మహిళా న్యాయవాదుల కోసం ప్రభుత్వం కట్టుబాటు









హైదరాబాద్, ఫిబ్రవరి 28 (మన ప్రజాప్రతినిధి): హైదరాబాద్‌లో నిర్వహించిన మహిళా న్యాయవాదుల సదస్సు 2026లో మంత్రి దానసరి సీతక్క పాల్గొని ప్రసంగించారు. మాజీ న్యాయవాదిగా తాను పనిచేసిన అనుభవంతో మహిళల న్యాయవ్యవస్థలో భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. న్యాయరంగంలో మహిళల పాత్ర పెరగడం న వ రా జ ం లో సమానత్వాన్ని బలపరుస్తుందని సీతక్క తెలిపారు. మహిళా న్యాయవాదుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టపరమైన రక్షణ అవసరమని అభిప్రాయపడ్డారు. న్యాయవాద వృత్తిలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రభుత్వం గుర్తిస్తోందన్నారు. మహిళా న్యాయవాదుల భద్రతకు సంబంధించి సమగ్ర చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. న్యాయరంగంలో మహిళలకు అనుకూల వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.సదస్సులో పాల్గొన్న మహిళా న్యాయవాదులతో సీతక్క ముచ్చటించి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. మహిళల సాధికారత దిశగా న్యాయరంగంలో మరింత ప్రోత్సాహం అవసరమని ఆమె అన్నారు.

# చిత్తు -బొత్తు ఆటగాళ్లను అరెస్ట్ చేసిన చేగుంట పోలీస్‌లు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 28:మసాయిపేట్ మండల పరిధిలోని రామంతపూర్ గ్రామ శివారులో చిత్తు-బొత్తు ఆడుతున్న వారిని శనివారం చేగుంట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను చేగుంట ఎస్ తెలిపిన కథనం ప్రకారం రామంతాపూర్ గ్రామ శివారులో చిత్తు-బొత్తు ఆడుతున్నారన్న సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 7 మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.24570 నగదు,వారి సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలం లో ఏవ్వరైనా ఆసాంఘీక కార్యకాలపాలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొపఉంచుతామని ఆయన సూచించారు

# ప్రజెంటేషన్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు







మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణంలోని ప్రజెంటేషన్ హైస్కూల్లో శనివారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య,వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా శ్రీధర్, కౌన్సిలర్ భూనాద్రి సురేష్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య, మాట్లాడుతూ పరిశోధనలే అత్యున్నత జీవన విధానానికి సోపానాలుగా మారుతాయని,విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.అలాగే విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అద్భుతంగా ఉన్నాయని వీరిని ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపాల్ కు అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ మానవ మేధస్సుతోనే ఇంతటి ప్రగతి మనం సాధించగలిగమని, విద్యార్థులు గొప్ప పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు తెలుసుకోవాలని,నేడు సమాజంలో కలవర పెడుతున్న అనేక రుగ్మతల పట్ల దృష్టి సారించి వాటిని నిర్మూలించే దిశగా పరిశోధనలు చేయాలని పేర్కొన్నారు.అలాగే ఈ సంవత్సరం నుండి క్లాస్ రూమ్ లో టీవీ స్క్రీన్లు ఏర్పాటు చేసి విద్యాబోధన చేస్తున్నామని అలాగే మా పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని,అలాగే మా స్కూలు ఆ హ్లా ద క ర మై న వా తా వ ర ణ ం, పె ద్ద క్యా ం ప ‌స్ , విశాలమైన క్రీడా ప్రాంగణం, కలిగి ఉన్నదని అలాగే ఉన్నత స్థాయి విద్యా ప్రమాణాలతో వచ్చే విద్యా సంవత్సరం నుండి డిజిటల్ క్లాసులు ప్రారంభిస్తున్నామని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం మా ప్రజెంటేషన్ స్కూల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ భూములపై ఘర్షణాత్మక పరిణామాలు

## మండిపాటు
## -బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండ


మెదటి పేజీ తరువాయి




ఖమ్మం, ఫిబ్రవరి 28 (మనప్రజాప్రతినిధి): ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్ల కూల్చివేత ఘటనపై రాజకీయ వేడి మరింత పెరిగింది. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకుని కూల్చివేసిన ఇళ్లను పరిశీలించారు. అనంతరం బాధితులను పరామర్శించి వారి ఆవేదనను తెలుసుకున్నారు. అధికారులు, పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించారని, తమ ఇళ్లలోని వంట సామాను సైతం తీసుకెళ్లారని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. కొందరు బాధితులు ఆయన కాళ్లపై పడి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. భూదాన్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు విల్లాలు నిర్మించుకుని నివసిస్తున్నారని, కానీ పేదల ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని కూల్చివేశారని బాధితులు ప్రశ్నించారు. తమపై అమలు చేసిన నిబంధనలు వారికి వర్తించవా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో



మాట్లాడిన ఈటల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సిసిఎల్ఏ ఆదేశాల పేరుతో యుద్ధభూమిని తలపించేలా ఇళ్లను కూల్చివేయడం మానవత్వ రాహిత్యమని పేర్కొన్నారు. చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులను కూడా చూడకుండా డోజర్లతో ఇళ్లను తొక్కించారని, ఇది సభ్య సమాజం తలదించుకునే చర్య అని అన్నారు. కోర్టులు ఎక్కడా ఇళ్లను కూల్చమని చెప్పలేదని, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించాయని తెలిపారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదని విమర్శించారు.వెలుగుమట్ల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని, కానీ ఇప్పుడు వారి ఆశలు నెరవేరలేదని ఈటల పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం, రెవెన్యూ మంత్రి, వ్యవసాయ మంత్రి వంటి సీనియర్ మంత్రులు ఉన్నా ప్రజల బాధలు తీరలేదని అన్నారు. బాధితుల సమస్యలను ప్రపంచానికి తెలియజేయాలనే ఉద్దేశంతో వచ్చిన జర్నలిస్టులపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. భూదాన్ భూములు పేదలకు ఇళ్లు, సాగు కోసం దానం చేసినవని, ఇవి ప్రభుత్వానికి జాగీర్ కాదని స్పష్టం చేశారు. పెద్దలు ఆక్రమించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు ఇళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. కూల్చివేసిన ప్రదేశంలోనే యుద్ధప్రాతిపదికన ఇళ్లు నిర్మించాలన్నారు. బాధితులు కోల్పోయిన సామాన్లకు కూడా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అంబేద్కర్ భవనంలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు బీజేపీ తరపున భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పూర్తిగా అండగా ఉంటుందని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.


# వేసవి కాలం, పక్షుల దాహం తీర్చండి





మనప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 28:ఎండ కాలం దృశ . సూర్యుడు తన తీవ్ర కిరణాలతో భూమిని కాల్చడం ప్రారంభిం చాడు. చెట్లు, మొక్కలు ఎండి పోతు న్నాయి. పక్షులు, జంతువులు దాహంతో ఇబ్బంది పడుతు న్నాయి.ఒక చిన్న పక్షి, ఛీ, ఎంత వేడిగా ఉంది! నాకు తాగడానికి నీరు కూడా దొరకడం లేదు, అని అంది.ఒక పెద్ద పక్షి, నాకు కూడా దాహంగా ఉంది. ఏదైనా నీటి స్థలం ఉంటే చెప్పండి,అని అంది.ఒక చిన్న పిల్ల పక్షి, అమ్మా, నాకు తాగడానికి నీరు కావాలి, అని అంది.పక్షుల తల్లి, చింతించకు, నేను వెళ్లి నీరు తెస్తాను" అని చెప్పి, వెళ్లింది.కొంత దూరంలో ఒక కుప్పెలో నీరు ఉంది. పక్షుల తల్లి అక్కడికి వెళ్లి, నీటిని తాగి, తన పిల్లలకు తీసుకొని వెళ్లింది.పక్షులు నీటిని తాగి, తమ దాహాన్ని తీర్చుకున్నాయి. అవి సంతోషంగా తమ గూళ్లకు వెళ్లాయి.ఈ కథ నుండి మనం పక్షులకు, జంతువులకు నీరు అందించడం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవచ్చు.పక్షులకు నీరు అందించడం ఎందుకు ముఖ్యం? 1. దాహం తీర్చడం: పక్షులు, జంతువులు దాహంతో ఇబ్బంది పడుతున్నప్పుడు, వారికి నీరు అందించడం ద్వారా వారి దాహాన్ని తీర్చవచ్చు. 2. ప్రాణాలను కాపాడడం: ఎండ కాలంలో పక్షులు, జంతువులు నీటి కొరత వల్ల చనిపోవచ్చు. వారికి నీరు అందించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చు. 3. పర్యావరణాన్ని కాపాడడం: పక్షులు, జంతువులు పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వారికి నీరు అందించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు.ఇవి పక్షులకు నీరు అందించడం యొక్క ప్రాముఖ్యత. చేగుంట మండల ప్రజలకు విజ్ఞప్తి, పక్షుల దాహం తీర్చండి

# ఇలా ఉంటే రోగాలు రావా...?





ప్రజాప్రతినిధి //నరుబుజ్జి: చెత్తాచెదారాలు నిండుగా చేరి అధ్వాన్నంగా మురుగుకాలువ కనిపిస్తున్న ఈ దృశ్యం సరుబుజ్జిలి మండలం లోని తెలికి పెంట పంచాయతీ అగ్రహారం గ్రామం లోనిది. గ్రామంలోని వీధిలో మురుగు కాలువలో చెత్తా చెదారాలు నిండుగా చేరిపోయి మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచి పోయిందంటూ ప్రజలు వాపోతున్నారు. దీంతో దుర్వాసనతో పాటు, దోమల బెడద ఎక్కువై పరిసరాల్లో నివసించలేని పరిస్థితి నెలకొందంటూ వీధి వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు మూడు నెలలుగా పారిశుధ్య పను లు చేపట్టకపోవడంతో కాలువలో చెత్తా చెదారాలు పేరుకుపోయా యని పేర్కొంటున్నారు. దీంతో రోగాలు బారిన పడుతున్నా మంటూ గ్రామ స్తులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి పారిశుధ్య పను లను చేపట్టి చెత్తాచెదారాలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చేగుంట 11వ వార్డులో ముమ్మరంగా అభివృద్ధి పనులు

## డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :చేగుంట పట్టణ గ్రామ పంచాయతీ పరిధి లోని 11వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వార్డు మెంబరు అస్మా పర్వీన్రహీమొద్దీన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయి. ఇందులో భాగంగా వార్డులో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ నేడు అధికారికంగా భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ డ్రైనేజీ పనులను చేపట్టినట్లు, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వంశీ, శివలక్ష్మి, సాయిబాబా, రవి, మౌనిక, నాగరాణి, ఉదయ్ రాజ్ తో పాటు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

# భూ భారతి పేరుతో భారీ కుంభకోణం..!

**-పేరు మార్చి ప్రజలను మోసం చేస్తున్నారు.**

**-భూ భారతి స్లాట్ బుకింగ్‌లో భారీ అవకతవకలు జరిగాయి.**

**-పూర్తి ఫీజు చెల్లించిన రైతులకే నోటీసులు జారీ చేశారు.**

**-కిందస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు దర్యాప్తు చేయాలి**

**-రోజుకు నాలుగు ఐదు గంటలే విశ్రాంతి తీసుకుంటూ ప్రజల కోసం హరీష్ రావు పోరాటం..**

**-నిరంతరం ప్రజల న్యాయం కోసం పోరాటం బిఆర్ఎస్ కొనసాగుతుంది**

**-జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి**






మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం, జనగామ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వ హించిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు,హాజరయ్యారు.ఈ సందర్భంగా ముందుగా భూ భారతి వ్యవస్థ,రైతుల సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై జన గామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,తీవ్ర విమర్శలు చేశారు.ధరణి పేరుతో అమలు చేసిన సాఫ్ట్‌వేర్‌ను కేవలం పేరు మార్చి భూ భారతిగా కొనసాగిస్తున్నారణి ఎమ్మెల్యే డా.పల్లా,విమర్శిం చారు. వ్యవస్థలో ఎలాంటి మౌలిక మార్పులు చేయకుండా ప్రజలను మోసం చేయడం సరైంది కాదు.రాష్ట్ర ప్రజలు నిజమైన మార్పును ఆశించారని,కానీ ప్రభుత్వం కేవలం పేరును మాత్రమే మార్చిందని వ్యాఖ్యానిం చారు.సీఎం రేవంత్ రెడ్డి,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అహంకార ధోరణితో మాట్లాడటం తగదన్నారు.తెలంగాణ ఉద్యమం నాటి నుంచి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడు తన్నీరు హరీష్ రావు అని ఎమ్మెల్యే పేర్కొ న్నారు.రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలే విశ్రాంతి తీసుకుంటూ మిగతా సమయాన్ని ప్రజల సమస్యల పరిష్కారానికే కేటాయి స్తున్నారని తెలిపారు.గత రెండేళ్లుగా రాష్ట్రంలో వచ్చిన ఏ సమస్యైనా ఆయన దృష్టికి వెళ్లకుండా లేదు.వరంగల్ జిల్లాకు వారం రోజుల్లో మూడుసార్లు రావడం ఆయన ప్రజలపై ఉన్న నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు.దేవాదుల ప్రాజెక్టు నీళ్లు వరంగల్‌కు అందడం లేదని ప్రజలు ఫిర్యాదు చేయగానే హరీష్ రావు వెంటనే స్పందించి ప్రెస్‌మీట్ నిర్వహించి ప్రభుత్వాన్ని నిలదీశారని చెప్పారు. ఆయన పోరాటం వల్లే ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.హరీష్ రావు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఆధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇరవై నాలుగు అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హెల్త్ సిటీ ఏర్పాటు కోసం కృషి చేశారు. ఎన్నికల ముందు పూర్తి చేయాలని భావించిన పనులు కొన్ని అడ్డంకుల వల్ల ఆగిపోయినా ఇప్పటికీ వాటిని పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు.కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ సమస్యపై కూడా ప్రజల తరఫున పోరాటానికి సిద్ధమవుతున్నారని,ప్రజా సమస్యలపై పోరాటమే ఆయన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు.జనగామలో భూ భారతి వ్యవహారంలో పెద్ద ఎత్తున అవకతవకలు వెలుగు చూస్తున్నాయి..స్లాట్ బుకింగ్ సమయంలో రైతులు పూర్తి రిజి స్ట్రేషన్ ఫీజు చెల్లించినప్పటికీ సిస్టమ్‌లో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే నమోదు చేసి, మిగిలిన మొత్తం అధికారులు,మీసేవ నిర్వాహ కులు,బ్రోకర్లు కుమ్మక్కైదారి మళ్లించినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.తహ సీల్దార్ కార్యాలయంలో కూడా వెయ్యి రూపాయలే నమోదు అయి నప్పటికీ మ్యూటేషన్, డాక్యుమెంటేషన్ పూర్తి చేయడం ప్రజల్లో అను మానాలకు తావిస్తోంది..కిందస్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికా రుల వరకు ఈ వ్యవహారం జరిగిందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్త మవుతున్నాయని చెప్పారు.ఈ వ్యవహారంపై వేలాది ఫిర్యాదులు వచ్చాయి. ఇప్పటికే కొంతమంది మీసేవ నిర్వాహ కులు,బ్రోకర్లను అరెస్ట్ చేసినప్పటికీ అసలు నష్టపో యింది రైతులేనన్నారు. ఇప్పుడు రైతులకు మిగిలిన డబ్బులు చెల్లిం చాలని నోటీసులు ఇవ్వడం పూర్తిగా అన్యాయమని మండిపడ్డారు.సమావేశాలకు రాకపోతే డబ్బులు వసూలు చేస్తామని బెదిరింపులు చేస్తున్నారని రైతులు తమ వద్దకు వచ్చి వేదన వ్యక్తం చేస్తున్నారు.పూర్తి డబ్బులు చెల్లించకుండా ఎంఆర్వో కార్యాలయానికి ఫైళ్లు ఎలా వచ్చాయో..సిస్టమ్‌లో తక్కువ మొత్తం చూపిస్తూ మ్యూటేషన్ ఎలా పూర్తయ్యిందో ప్రభుత్వం సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే పల్లా, డిమాండ్ చేశారు.అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులకు జారీ చేసిన నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.రైతుల హక్కులను కాపాడే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు

# వారం సంత ప్రారంభించిన సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 28:గ్రామీణ ప్రాంత ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా చందాయిపేట్ గ్రామంలో అంగడి బజార్ ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా అన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగడి బజార్ ఏర్పాటు గ్రామాభివృద్ధి దిశగా ఇది మరో ముంద డుగుగా భావిస్తున్నామని గ్రామ ప్రజలు ఇప్పటివరకు కూరగాయల కోసం సమీప పట్టణాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలోనే శనివారం అంగడి బజార్ నిర్వహిస్తామని . రైతులు నేరుగా తమ పంటలను తీసుకువచ్చి విక్రయించుకునేలా ఏర్పాట్లు చేసామన్నారు,ఈ బజార్ ద్వారా గ్రామ ప్రజలకు, తాజా కూరగాయలు సరసమైన ధరలకు లభించడంతో పాటు, రైతులకు మధ్యవర్తుల సమస్య లేకుండా ప్రత్యక్షంగా విక్రయించే అవకాశం లభించనుందన్నారు. స్థానిక రైతులు తమ పంటలకు తగిన ధర పొందాలన్నారు.అంగడి బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా,, ఉప సర్పంచ్ పబ్బ నాగేష్ గుప్తా, పెద్ద శివనూర్ సర్పంచ్ నర్సిములు,, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

# వైద్య విద్యను అభ్యసించి డాక్టర్



శ్రీకాకుళం,సరుబుజ్జిలి//మనప్రజాప్రతినిధి: పెద్దమతలబు పేట గ్రామానికి చెందిన కనుమెట్ట రవీంద్ర బాబు కృషి పట్టుదల అంకిత భావంతో కష్టపడి చదివి విశేషమైన ప్రతిభ పాటవాలు కనబరచి శ్రీకాకుళం రాగోలు లో ఉన్న జేమ్స్ లో వైద్య విద్యను అభ్యసించి డాక్టర్ గా శనివారం జరిగిన కళాశాల స్నాతకోత్సవంలో వీదీదీూ పట్టా అందుకున్నాడు, రవీంద్ర బాబు తాత గారు కనుమెట్ట రంగనాథాచార్యులు గారు వైద్య రంగం అంతగా అబివృద్ధి చెందని రోజుల్లో నే పెద్ద మతలబు పేట గ్రామం నుండి చుట్టుపక్కల ఎంతో మంది పేదలకు వైద్యసేవలను అందించి ఆరోగ్య జీవన విధానం శైలికి జీవం పోసిన ఆయుర్వేద వైద్య విద్వాన్, ఇక రవీంద్ర బాబు తండ్రి రమణ మూర్తి, పెదనాన్న, చిన్నాన్న అందరూ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీస్ వైద్యులుగా ఎంతో మంది ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రశంసలు పొందుతున్నారు, రవీంద్ర బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య రంగంలో పీజీ విద్యను అభ్యసించి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న తన ఆశయం నెరవేరేలా శ్రమిస్తానని అన్నారు, నేటి యువత డాక్టర్ కావాలన్న కల నెరవేరడానికి భయపడాల్సిన అవసరం లేదని అందుబాటులో ఉన్నా అవకాశాలు సర్వినియోగం చేసుకొని శ్రమిస్తే తప్పకుండా వీదీదీూ సీటు సాధించి డాక్టర్ అవ్వొచు అని, తను డాక్టర్ కావడానికి తన తల్లి సుశీల వృతి రీత్యా ఉపాధ్యాయురాలు అవడం తల్లి సూచనలు సలహాలు తన విజయానికి దోహదం చేసి తాను డాక్టర్ కావాలన్న తన తండ్రి కల నెరవేరడానికి బాటలు వేసిందని తెలియజేశారు.

# మదీనా బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు సీఎం చేతుల మీదుగా పరిహారం

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (మనప్రజాప్రతినిధి): సౌదీ అరేబియా మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పరిహారం అందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అందుకే వారందరినీ సచివాలయానికి పిలిచి ప్రత్యక్షంగా పరామర్శించామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రమాదం జరిగినట్లు తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకు

# నేషనల్ హైవే అథారిటీ...

హైదరాబాద్//మనప్రజాప్రతినిధి:డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ గార్ల విగ్రహాలను తిరిగి ప్రతిష్టించాలని అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ శ్రీ.బక్కి వెంకటయ్యహైదరాబాద్.నేషనల్ హైవే 765 రోడ్డు వెడల్పు లో భాగంగా పోతరెడ్డి మరియు చిట్టాపూర్ గ్రామాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు,సుభాష్ చంద్రబోస్ గార్ల విగ్రహాలను తొలగించి పక్కన పెట్టగా...వాటిని మళ్లీ యధావిధిగా రానున్న అంబేద్కర్ గారి జయంతి వరకు ప్రతిష్టించాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఆదేశించి డెడ్ లైన్ ను విధించారు..అలాగే నేషనల్ హైవే లోని సెంట్రల్ లైట్ల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కోరారు.అనంతరం నేషనల్ హైవే అథారిటీ అధికారు లు చైర్మన్ వెంకటయ్య గారి ఆదేశాల మేరకు తప్పకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య గారితో పాటు కమిషన్ సభ్యులు నెనావత్ రాంబాబు నాయక్, నేషనల్ హైవే అథారిటీ లు ఇతర అధికారు లు పాల్గొన్నారు.



# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంపదవీ విరమణ పొందిన ఎస్బి ఎస్సై సూర్యనారాయణను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ శనివారంతో పదవీ విరమణ పొందిన సూర్యనారాయణని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు.37 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించిన సూర్యనారాయణ సేవలు ప్రశంసనీయం అని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బంది తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు.గత 37 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ తాము సాధించిన అనుభవాన్ని పదవీ విరమణ పొందిన సూర్యనారాయణ ఎస్పీకి వివరించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ మల్లయ్య స్వామి,ఏఓ మంజ్యా నాయక్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# దుక్కిదున్నకుండా మొక్కజొన్న సాగులో సస్యరక్షణ

సరుబుజ్జిలి ప్రజా ప్రతినిధి :ఆముదాలవలస వ్యవసాయ పరిశోధన స్థానం మరియు డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొక్కజొన్న సాగులో ఎరువులు యాజమాన్యం ముఖ్యమని రైతు సదస్సులో ఆమదాలవలస సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ చిట్టిబాబు అన్నారు.శనివారం సరుబుజ్జిలి మండలం వీ ఆగహారం గ్రామంలో మొక్కజొన్న పంటలో అధిక దిగుబడుల కొరకు పాటించవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల పట్ల అవగాహన కల్పించారు. పంట విత్తిన సమయంలో నెలకు 50కిలోల ణూ్రా తప్పని సరిగా అందించాలి. పంట విత్తిన 15-20 రోజుల నుండి యూరియా 45 కిలోలు మరియు పోటాష్ 20 కిలోలు చొప్పున ప్రతి 20 రోజులకు వేసుకుంటే సరైన స్థాయిలో పోషకాలు అందడమే కాక కండె బలంగా తయారవుతుందని సూచించారు. రబి కాలంలో వేసిన పంటకు కత్తెర పురుగు సమస్యతో పాటు మొవ్వు పురుగు కుడా ఆశించి బాగా నష్ట పరుస్తుందని వీటికి ప్రారంభ దశ నుంచి నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు అవగాహన కల్పించారు. అందుకుగాను 15 రోజుల వయసు ఉన్నప్పుడు వేప నూనెను ఐదు మిల్లీమీటర్లు ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకోవాలి 25 రోజుల వయసులో పురుగు ఉధృతిని మనం గమనించినప్పుడు ఇమామేక్టిన్ బెంజోయేట్ అనే మందును ఎకరాకు 80 గ్రాములు 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. మొవ్వు పురుగు ఉధృతి ఉంటె క్లోరంత్రానీలిప్రోల్ అనే మందును 60 మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటికి కలిపి మొక్క మొవ్వులో పడే విధంగా పిచికారి చేయాలనీ సూచించారు. అలాగే మొక్కజొన్న వంటి పంటల అనంతరం పెసర, పిల్లి పెసర, కట్టె జనుము వంటి పంటలు వేసుకున్నట్లయితే నేల ఆరోగ్యం మెరుగుపడి తదుపరి పంటకు సరైన దిగుబడులు పొందవచ్చని సూచించారు.దున్నకుండా మొక్కజొన్న సాగు చేపట్టడం వలన అదనపు సాగు ఖర్చులు, సుమారు 2,3 నీటి తడులు ఆదాచేయవచ్చని డాక్టర్ రెడ్డిస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ పి. తవిటినాయుడు అన్నారు. గ్రామస్థాయిలో లీడ్ ఫార్మర్స్ వద్ద డబుల్ వీల్ మార్కర్స్ అందుబాటులో ఉంచామని, వాటిని రైతుల పరస్పర సహకారంతో సక్రమంగా వినియోగించుకుంటూ మొక్కజొన్న సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చెయ్యాలని కోరారు.కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయ కర్తలు లావణ్య , రాజు కుమార్ , రమేష్ మరియు సమీప మండల పరిధిలో లీడ్ ఫార్మర్స్ గ్రామ రైతులు శ్రీనివాస్ తంగి రాములు పాపారావు ఈశ్వర్ అప్పన్న, తదితరులు రైతులు పాల్గొన్నారు.




# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణాకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..జిల్లా సరిహద్దుల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేయాలని అన్నారుచెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ, డయల్ 100 కాల్స్, పిటిషన్ ఎంక్వైరీలు, విలేజ్ హిస్టరీ షీట్లు, హిస్టరీ షీట్లు, ఎన్‌బిడబ్ల్యులు, సిసిటిఎన్ఎస్, రిసెప్షన్, యుఐ కేసులు, వివిధ కేసుల్లోని వాహనాలు, పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, 5-ఎస్ అమలు, గ్రామ సందర్శన, అంతర్ రాష్ట్ర సరిహద్దు ఇసుక చెక్‌పోస్టులు, పెట్రోలింగ్ వ్యవస్థ, విజిబుల్ పోలీసింగ్ అమలుపై సమీక్ష జరిపారు.



# గ్రామ సమస్యల పరిష్కారానికి తొలి అడుగు సూరంపల్లి గ్రామసభ

(మన ప్రజా ప్రతినిధిఫిబ్రవరి 28):సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో తొలి గ్రామసభను గంగాధరి సప్న స్వామి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై గ్రామసభలో సమగ్రంగా చర్చించారు.గ్రామంలోని మురుగు సమస్యలు, వీధి దీపాల ఏర్పాటు, ఈగలుదోమల నివారణ చర్యలు, హరితహారం కార్యక్రమం అమలు, సీసీ రోడ్ల నిర్మాణం, వాడకట్టులో బోర్ మోటార్ల సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాటి సాయి, వార్డు సభ్యులు బొల్లం సత్తవ్వ, దోమల ప్రమీల, బండి శ్రీలత, కడారి పోచయ్య, ముత్యాల నరసవ్వ, బొల్లం రాజేష్, గంగాధరి దుర్గయ్య, కెంబసరి మల్లేష్, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# సూరంపల్లి అంగన్వాడిలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహణ

(మనప్రజా ప్రతినిధి ఫిబ్రవరి 28):పోషణ మాసం దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలోని మొదటి అంగన్వాడి కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణతో పాటు పిల్లల ఆరోగ్యాభివృద్ధి కోసం మొక్కల పెంపకం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి పరిసరాల్లో పలు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగాధరి స్వప్న స్వామి, ఉప సర్పంచ్ తాటి సాయి, వార్డు సభ్యులు బొల్లం సత్తవ్వ, బండి శ్రీలత, కడారి పోచయ్య, బొల్లం రాజేష్, గంగాధరి దుర్గయ్య, కెంబసరి మల్లేష్, సీఏ మహేందర్ పాల్గొన్నారు. అలాగే అంగన్వాడి టీచర్లు బాలమణి, రజిని, నాగరాణి, అంగన్వాడి ఆయాలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.పోషకాహారం, పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.




# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమం

నేరేడుచర్ల ( మన ప్రజాప్రతినిధి దినపత్రిక) లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి కుమార్తె సుష్మ పుట్టినరోజు సందర్భంగా నేరేడుచర్ల మెయిన్ సెంటర్‌లో అల్పాహార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ, క్లబ్ ద్వారా సుమారు 200 మందికి అల్పాహారం అందించడం ఎంతో సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్లు సి.హెచ్. ప్రభాకర్ రెడ్డి, బి. మధు, క్లబ్ సభ్యులు కంది బండ శ్రీనివాస్, లాయర్ విశ్వనాథ్, బసవ కోటి, బాల వెంకటేశ్వర్లు, బాలు, గుండ సత్యనారాయణ, సూర్యనారాయణ రెడ్డి, చిలకరాజు శ్రీనివాస్, గంధం సవయ్య, ములగుండ్ల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక)జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు తన ప్రయోగాల ద్వారా భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన శాస్త్రవేత్త "భారతరత్న" సర్ సి వి రామన్ కు నోబెల్ బహుమతి సాధించి పెట్టిన ప్రయోగం "రామన్ ఎఫెక్ట్"ను ప్రకటించిన రోజు "జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం"గా జరుపుకుంటారని, విద్యార్థులు శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు, ఆవిష్కరణలు చదువుతూ స్ఫూర్తి పొంది చదు వుల్లో,భవిష్యత్తులో శాస్త్ర,సాంకేతిక రంగాల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. ఈ సందర్భంగా సైన్స్ ఉపాధ్యాయులు ఎం సైదులు ఎం మాధవి ఎం జానకి రాములు ఆర్ శౌరి విద్యార్థులకు క్విజ్,వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారావు అన్నపూర్ణ జానయ్య బికోజి రామ్మూర్తి హాస్రున్ ఎన్వి నాగమణి యాదగిరి నగేష్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు




# అర్జున్ పట్ల జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం,చేర్యాల మండలం,అర్జున పట్ల గ్రామంలోని,జడ్పీహెచ్ఎస్.స్కూల్లోఘనంగాసైన్స్ దినోత్సవం..సైన్స్ ఫలాలు సమాజా నికి అందాలి.అర్జునపట్ల ప్రధానోపాధ్యాయుడు సుదర్శనరెడ్డి,ఏ పని అయినా ప్రయోగాత్మకంగా కన్న ప్రయోజనాత్మకంగా ఉండలని అప్పుడే సైన్స్ ఫలాలు సమాజానికి అందుతాయని..భావితరాలు ప్రతీ విషయాన్ని పరిశీలించి .. పరిశోధించాలని ఎందుకు అనే ప్రశ్న తోనే విజ్ఞానం పెరుగుతుందని పిల్లల్లో ప్రశ్నించడం అలవాటు చేస్తేనే ప్రతిభ వెలికి వస్తుందని చేర్యాల మండలం లోని అర్జునపట్లఉన్నత పాఠశాల లో జరిగిన. సైన్స్ సంబరాల్లోఉపాధ్యాయులు అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు.కలాం,సి.వి.రా మన్,వివిధ శాస్త్రవేత్తల వేషధారణ తో పాటు,క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.పాల్గొన్న విద్యార్థులకు. బహుమతులు అందచేసారు.ఈ సైన్స్ దినోత్సవం లో ఉపాధ్యాయులు కులకర్ణి ఎం.ఆర్. మూర్తి,సరిత,మల్లికార్జున్,శాదుల్ల,విద్యార్థులు పాల్గొన్నారు.

